# రాణాకలాన్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా బృందం

**నేటి ప్రభాత దర్శిని, నిజామాబాద్:** ఎడపల్లి మండల పరిధిలోని రాణాకలాన్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా స్థాయి అధికారుల బృందం సందర్శించింది. పాఠశాలలో అమలవుతున్న విద్యా విధానం, విద్యార్థులకు అందుతున్న వసతులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా జిల్లా కమిటీ సభ్యులు భూత బ్రహ్మం, శివకుమార్ విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. ముఖ్యంగాఎఫ్.ఎల్.ఎన్ పై విద్యార్థులకు గణితం, ఆంగ్ల భాషల్లో ఉన్న పట్టును, వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. బేస్‌లైన్, మిడ్-లైన్ పరీక్షలను ఏ విధంగా నిర్వహించారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, ఉపాధ్యాయుల బోధన తీరు వంటి సుమారు 50 అంశాలపై సమగ్ర నివేదికను రూపొందించినట్లు తెలిపారు. ఈ నివేదికను త్వరలోనే ఉన్నతాధికారుల ద్వారా రాష్ట్ర విద్యాశాఖకు పంపనున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయురాలు నీలకుమారి, సి.ఆర్.పి రాకేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# కిక్ బాక్సింగ్ లో స్టేట్ కి సెలెక్ట్ అయిన రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు





**నేటి ప్రభాత దర్శిని, ఫిబ్రవరి 17 (ముస్తాబాద్-ప్రతినిధి ):**సిరిసిల్లలో జరిగిన సీఎం కప్ 2026 డిస్ట్రిక్ట్ లో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ కి సెలెక్ట్ అయిన ముగ్గురు విద్యార్థులు,అండర్ 60 కేజీ గర్ల్స్ కేటగిరి:అయేషా,అండర్ 63కేజీ బాయ్స్ కేటగిరి సృజన్,అండర్ 69 కేజీ బాయ్స్ కేటగిరి:రిశ్విత్.డిస్ట్రిక్ లెవెల్ లో ముగురికిసృజన్,రిశ్విత్ ,అయేషా కి బంగారు పథకాలు మరియు ముగ్గురు అఖిల్, అలీషా ,వర్షిత కి వెండి పథకాలు వచ్చాయి.బంగారు పథకాలు వచ్చిన వారిని స్టేట్ లెవెల్ కి పంపించడం జరుగుతుంది.ఈ యొక్క పథకాలను డైసో అజ్మీరా రాందాస్ సార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ యొక్క పోటీలకు రాఘవేంద్ర స్కూల్ కిక్ బాక్సింగ్ కోచ్ వోడ్నాల శ్రీనివాస్, కరెస్పాండంట్ నరేష్, హెడ్ మాస్టారు మంజుల అపర్ణ మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.

# ఘనంగా కేసీఆర్ జన్మ దిన వేడుకలు

**నేటి ప్రభాత దర్శిని, జనవరి 17 (ముస్తాబాద్- ప్రతినిధి ):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మ దినాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ విగ్రహం వద్ద ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే సామాజిక సేవలో భాగంగా ఆటో కార్మికులకు ఆరోగ్య భీమా కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్తాబాద్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు, మాజీ జెడ్పిటిసి జనగామ శరత్ రావ్, సేస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఎద్దండి నరసింహారెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ రావు, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, సర్వర్ పాషా, శీలం స్వామి, మనోహర్, భరత్, దబ్బెడ రేణుక, మింగని స్వర్ణలత,ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి**

బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ ఆధ్వర్యంలో బారాస శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పాలనా కాలంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ధ్యేయం గా పరిపాలన సాగిందని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, పేదల కోసం సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాల వల్ల ప్రజలకు సకాలంలో లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. బారాస ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందన్నారు. ఈకార్యక్రమంలో రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, మాజీ జడ్పిటిసి నార్ల రత్నకుమార్, నాయకులు ఖలీల్, ఫిరోజ్ ఖాన్, బోడ చందర్,కౌన్సిలర్లు రమేష్ యాదవ్, శివసూరి, హబీద్, చాకలి సాయిలు, అంజద్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాగు చేస్తున్న పంట వివరాలు నమోదు చేసిన ఎఇఓ జ్ఞానేశ్వర్





**నేటి ప్రభాతదర్శనీ ప్రతినిధి.** బాన్సువాడ మండలం కోనాపూర్ క్లస్టర్ రైతు వేదికలో పులిగుండు తండా గ్రామంలో రైతు నమోదు ( ఫార్మర్ రిజిస్ట్రీ) రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేశారు.ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్ ,రైతు భరోసా , భవిష్యత్తు పథకాలు సులభంగా పొందవచ్చుని రైతులకు తెలియజే శారు.ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర్మంలో కోనాపూర్ గ్రామస్తులు దిల్ రాజు, గాంధారి నారాయణ , శ్రీనివాస్ పులిగుండు తండా లకావత్ రామారావు, కారోభారీ సంతోష్ , పరుశురాం మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు...

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు.

**- గులాబీమయమైన బీర్కూర్**

**- సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్, బాజిరెడ్డి జన్మదిన వేడుకలు..**



**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలను బీర్కూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో కామప్ప చౌరస్తా నుంచి గాంధీచౌక్ వరకు బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున్న ర్యాలీగా బయలుదేరారు.. అనంతరం గాంధీ చౌక్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మ తేజ మాట్లాడుతు.. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు..2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ నాయకులు జుబేర్, నార్ల రత్నకుమార్, దుద్దాల అంజిరెడ్డి, గాండ్ల కృష్ణ, బీర్కూర్ బిఅర్ఎస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ చీదరి బాలకృష్ణ, గొల్ల శివకుమార్, కుర్రి కృష్ణ, వార్డ్ మెంబర్ ఆకుల నవీన్, గాండ్ల సంతోష్, చామకూర రాజు, రామ్ సాని బుమ్మయ్య, మేకల రాములు, గొల్ల సాయిలు,మెక్కా రమేష్, దయాకర్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు..

# పేదల పెన్నిధి మాజీ సీఎం కేసీఆర్

**నేటి ప్రభాత దర్శిని, బాన్సువాడ ప్రతినిధి:** మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేదల పెన్నిధి అని చందూరు మండలం గోవుర్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను గ్రామ మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదినాన్ని సైతం టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



